# అధినేత రాకతో గులాబీ శ్రేణుల్లో జోష్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను చూసేందుకు వచ్చిన చిన్నారి

రోడ్ షోలో నినాదాలు చేస్తున్న సింగరేణి కార్మికులు

రోడ్‌షోకు తరలివచ్చిన జనం

రోడ్ షో లో డ్యాన్స్ చేస్తున్న పుట్ట మధు

గోదావరిఖని/కోల్‌సిటీ/పాలకుర్తి/ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, మే 3: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ఖని' పర్యటనతో గులాబీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తున్నది. రోడ్‌షోకు పెద్దసంఖ్యలో జనం తరలిరావడంతో కార్మిక క్షేత్రం పులకించింది. మహిళలు మంగళహారతులతో ఉద్యమనేతకు అపూర్వ స్వాగతం పలికారు. ప్రజలు ప్రచార రథంపై పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటారు. కేసీఆర్ తనదైన శైలీలో విసిరిన పంచులకు ఈలలు వేస్తూ ప్రతిస్పందించారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రకు కార్పొరేషన్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. బస్సుయాత్ర కంటే రెండు గంటలు ముందుగానే గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ చౌరస్తాకు వందలాది మంది మహిళలు చేరుకున్నారు. డప్పు కళాకారులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలతో కలిసి మహిళలు నృత్యం చేశారు. గులాబీ బాస్‌ను చూసేందుకు చంటిపిల్లలతో కలిసి తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ వద్ద పటాకులు పేల్చారు.డీజేలో సారే రావాలంటున్నరే తెలంగాణ పల్లెల్లో... పాటకు మహిళలు నృత్యం చేశారు. రాజీవ్‌రహదారి పొడవున ఎన్టీపీసీ, గోదావరిఖని, రాజేష్ థియేటర్ వద్ద వందలాది మంది అభిమానులతో కోలాహలం కనిపించింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో రాజీవ్‌రహదారి ప్రాంతం కిక్కిరిసిపోయింది. టీజీబీకేఎస్ నాయడు మిర్యాల రాజిరెడ్డితో కలసి వందలాది మంది సింగరేణి కార్మికులు తెల్లటోపిలు ధరించి బీఆర్ఎస్ అధినేతకు స్వాగతం పలికారు. రోడ్ షోలో కొప్పుల ఈశ్వర్ సౌమ్యుడు, మంచివాడు అని గులాబీ బాస్ అనడంతో ప్రజలు కేరింతలు కొట్టారు. మున్సిపాల్ చౌరస్తాలో బస్సుయాత్రకు గుమ్మడికాయలు, బిందలతోనీళ్లు పోసి స్వాగతం పలికారు.

గోదావరిఖనిలో జరిగిన రోడ్డు షోకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గంటన్నర ముందుగానే హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఎన్టీపీసీకి చేరుకున్నారు.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్‌లు పూలబొకే అందించి స్వాగతం పలికారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో 8 గంటలకు తలపెట్టిన రోడ్డు షోకు రెండు గంటల ముందే సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు వేలాది సంఖ్యలో చౌరస్తాకు చేరుకున్నారు. రోడ్డు షో వేదిక వద్ద కళాకారుల ఆట..పాటలు ప్రజలను ఆలోచింపచేశాయి. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను పాటల రూపంలో కళాకారులు తమ గళం వినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా, ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న తీరుపై కళాకారులు పాటల రూపంలో రక్తికట్టించారు. కళా వేదిక వద్ద మహిళలు, వృద్ధులు, చిన్నారులు పాటలకు కోరస్ కలుపుతూ జై కేసీఆర్..జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. వృద్ధులు, వికలాంగులు, రైతులు కళాకారుల పాటలు ఆలోచింపచేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రజలను ఇరకాటంలో పడేసిందంటూ వేదిక వద్ద ప్రజలు గొంతెత్తి చాటారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి చుట్టూ కి.మీ వరకు కేసీఆర్ ప్రసంగం వినేందుకు ప్రత్యేకంగా మైకులు ఏర్పాటుచేశారు. రాత్రి 8 గంటల వరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఇసుక వేస్తే రాలనంతా జనంతో జాతరను తలపించింది. దాదాపు 2 గంటల పాటు ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక కోసం ఎంతో ఓపికగా ఎదురుచూశారు. శుక్రవారం రామగుండంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతల మధ్య వడగాలులకు కూడా మహిళలు, వృద్ధులు తట్టుకుంటూ కేసీఆర్ కోసం ఆతృతగా ఎదురుచూశారు. చంటి పిల్లలను భుజాన ఎత్తుకొని మరీ కేసీఆర్‌ను చూసేందుకు రోడ్డు షోకు తరలివచ్చారు. సింగరేణి కార్మికులు టోపీలు ధరించి రోడ్డు షోకు తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న తీరుపై కళాకారులు పాడిన పాటలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. కేసీఆర్ రాక కోసం దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. రాత్రి 8 గంటలకు ఎన్టీపీసీ నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు ఒగ్గు డోలు కళాకారులు, పార్టీ కార్యకర్తలు స్వాగత ర్యాలీగా వచ్చారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు రాత్రి గం.8.55లకు కేసీఆర్ బస్సు యాత్ర చేరుకోగానే జనం ఉత్తేజంతో స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. చౌరస్తాకు వచ్చి రాగానే కేసీఆర్ బస్సుపై నుంచే తన ప్రసంగం ప్రారంభించగా, ప్రజలు జై కేసీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం కేసీఆర్ ప్రసంగం ఆద్యంతం అందరినీ రక్తి కట్టించింది. కాంగ్రెస్, బీజేపీ రెండూ తోడు దొంగలేననీ, తన గొంతు నొక్కేందుకు ఎన్నికల కమిషన్‌ను పురమాయించి 48 గంటలు ఆపివేసిందంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను ఏం పాపం చేశానని 48 గంటలు నన్ను ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకున్నారంటూ కేసీఆర్ ప్రశ్నించారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పెద్ద ప్రమాదం పొంచి ఉందంటూ కేసీఆర్ చెప్పుకొచ్చారు. పదేళ్ల పాటు తాము ఇస్తున్న సంక్షేమ పథకాలకు కొసరుగా కాంగ్రెస్ పార్టీ ఇస్తామని చెప్పడంతో ప్రజలు ఆశపడి ఓట్లు వేశారనీ, కానీ అందులో ఏ ఒక్కటీ అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశాడని అనడంతో ప్రజలు కూడా తాము మోసపోయామంటూ గళం వినిపించారు. రైతుబంధు బంద్... తులం బంగారమని అదీ లేదు.. ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.2500 అని ఇలా కల్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు ఏ ఊరుకు వోతే ఆ ఊరు దేవుడి మీద ఒట్టు వేస్తున్నాడని కేసీఆర్ తనదైన శైలిలో మాట్లాడటంతో ప్రజలు నవ్వులు కరిపించారు. సింగరేణి సంస్థ చాలా ప్రమాదంలో పడబోతుందని, కార్మికులు ఆలోచించి ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. 25యేళ్ల పాటు సింగరేణి కార్మికుడిగా పని చేసిన సౌమ్యుడు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుంటేనే పార్లమెంట్‌లో మనకు కొట్లాడే బలం ఉంటుందని, సింగరేణి సంస్థను కాపాడుకుంటామని చెప్పడంతో ప్రజలు, కార్మికులు చెయ్యెత్తి తమ ఓటు బీఆర్ఎస్‌కే అంటూ నినదించారు. దాదాపు అర్ధగంటకు పైగా కేసీఆర్ ప్రసంగంను ప్రజలు ఓపికగా వినడంతోపాటు కేసీఆర్‌కు జై కొడుతూ నినాదాలతో హోరెత్తించడంతో రోడ్డు షో గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

**NOTICE**

The Marriage between Maddela Vijay Roy & Bitla Swarna Latha has been Nullified & Void on 12-03-2024 in District Family Court (VI) of Kukatpally, Hyd, Telangana, Case No: FCOP 660/2021.

**Cell: 9491568486**

నమస్తే తెలంగాణ CLASSIFIED

**NAME CHANGE**

★Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Mutyala Sree Saketh reddy S/o. Mutyala Sripal Reddy.

NTK-311452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# బలమైన ఆయుధం ఓటు మాత్రమే

పెద్దపల్లి రూరల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

మంథని రూరల్ : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథనిరూరల్, మే3: గరీబోళ్లకు బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంథని మండలం రచ్చపల్లి ఆర్‌అండ్ ఆర్ కాలనీ, ఎక్లాస్‌పూర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని వివరించారు. పదేళ్ల బీఆర్ ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ హామీలకు మోసపోవద్దు**

సుల్తానాబాద్ రూరల్,మే 3:కాంగ్రెస్ నాయకుల హామీలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికీ కేసీఆర్ ఇచ్చిన పథకాలే వస్తున్నాయన్నారు. మండలంలోని చిన్నకల్వల, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లిఓ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఉపాధిహామీ పని చేస్తున్న వారందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, ఎంపీటీసీ గుర్రం సంపత్‌గౌడ్, నాయకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, రాజ మల్లయ్య, భూమేశ్‌కుమార్, మనోజ్‌గౌడ్, కుమార్‌గౌడ్, శ్రీనివాస్, నారాయణ, మొండయ్య, రాజేశం, సాయి వంశీ, అనిల్, గుడుగుల సతీశ్, రాజయ్య, కందుకూరి సురేశ్, మహేందర్, బాలాజీ, చంద్రయ్య, శ్రీహరి, లింగయ్య, సారయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, మే 3: మండలంలోని పెద్దకల్వలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, ఉద్యమ నాయకులు సలేంద్రకొమురయ్య యాదవ్, నాయకులు సలేంద్ర రాములు యాదవ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మర్కులక్ష్మన్, తీగల ధర్మపురి, నర్ల అంజయ్య యాదవ్, పెగడ శ్రీనివాస్ యాదవ్, నర్ల సాయి యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తేలుకుంటలో..**

జూలపల్లి, మే 3 : పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిం చాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తేలుకుంటలో ఈజీఎస్ పని ప్రదేశాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కలిసి ఓటర్లను అభ్యర్థిస్తూ కరపత్రాలు అందజేశారు.ఇక్కడ ఎంపీటీసీ సభ్యులు తమ్మడపేని మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కరెడ్డి, నాయకులు చొప్పరి శేఖర్, చొప్పరి నర్సింగం, నల్లాల స్వామి, తీగల వీరేశం, నేవూరి మల్లేశం, తడకపెల్లి వెంకటేశం, పిట్టల రాజ్‌కుమార్, తీగల స్వామి, జూపాక సతీశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు**

కాల్వశ్రీరాంపూర్, మే3: ఎంపీపీ నూనేటి సంపత్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్ ను ఎంపీ అభ్యర్థి గా గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీటీసీ లు బొల్లమల్ల కౌసల్యాశంకర్, కదురు మానస సతీశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కామిడి సంధ్యావెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్ యాదవ్, మాజీ సర్పంచులు బైరం రమేశ్, శిలారపు మల్లయ్య, జక్కె రవీందర్, నాయకులు కరుణాకర్‌రావు, గొడుగు మల్లేశ్, నిదానపురం దేవయ్య, బొల్లి ప్రేమ్‌కుమార్, ఈర్ల శంకర్, గరిడె అశోక్, చందర్‌రావు, కూస సతీశ్, ధర్మల రవి, ఆయా గ్రామాల అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈశ్వర్ గెలుపు ఖాయం

మంథని, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయమని మంథని డివిజన్ దళిత బంధు కమిటీ సభ్యులు అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఎంపికను చేసిన 1,100 దళిత బంధు కుటుంబాల పక్షాన మంథని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు మ్దదతు పలుకుతున్నట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో మంథని దళిత బంధు డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్ల స్వామి, కోశాధికారి గద్దల శంకర్, మంథని మండల కోశాధికారి గడిపెల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తిరుపతి, తోటపల్లి రాజబాబు, శ్రీకర్, సభ్యులు పాల్గొన్నారు.

జూలపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న రఘువీర్ సింగ్

మంథని : మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

## యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిరూరల్, మే 3: రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఉప్పు నవీన్(29) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడని బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నవీన్ మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పుల భారం పెరగడం, చేసే కూలీ పనుల మీద అప్పులు తీరక పోవడంతో మనస్తాపం మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో నవీన్ మద్యానికి బానిస య్యాడు. మద్య మత్తులో గురువారం రాత్రి పురుగుల మందు తాగగా, గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి దవాఖానకు, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య అర్చన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కొడుకులున్నారు.

## మంథనిలో 46.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు

మంథని, మే 3: రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మంథనిలో 46.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు శుక్రవారం నమోదయ్యాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతల్లో మంథని లో 46.7 డిగ్రీలు ఉండడంతో ఈప్రాంతాన్ని తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ(టీఎస్ డీపీఎస్) రెడ్ అలర్ట్ ప్రకటించారు. రాష్ట్రంలో తీవ్రంగా పెరిగిన ఉష్ణోగ్రతల్లో మంథని రెండో స్థానంలో ఉంది. ఈ వేసవిలో తొలి సారిగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఈవీఎం పనితీరును చెక్ చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

## అదనపు ఈవీఎంల మొదటి దశ ర్యాండమైజేషన్

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మే3: లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవీఎంల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి అదనపు ఈవీఎంల మొదటి దశ ర్యాండమైజేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పెద్దపల్లి లోక్‌సభ పార్లమెంట్ పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకుడు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, వివిధ పార్టీల ప్రతినిధులు, ఈడీఎం కవిత, ఎన్ఐసి, కలెక్టరేట్ సిబ్బంది అజీమ్, కిరణ్ పాల్గొన్నారు.

### అదనపు ఈవీఎంల తరలింపు

అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎంలను తరలిస్తున్నామని పెద్దపల్లి పార్లమెంట్ ఆర్వో, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోనీ ఈవీఎం గోదాం నుంచి అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. వెంట కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాశ్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల వారీగా ఈవీఎంల కేటాయింపు**

లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఈవీఎంల కేటాయింపు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తాతో కలిసి ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈడీఎం. కవిత, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు

స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ, కలెక్టర్

రామగిరి, మే 3: లోక్‌సభ ఎన్నికల తర్వాత స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే ఈవీఎంల రక్షణ, కౌంటింగ్ రోజున పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండం సీపీ ఎం.శ్రీనివాసులు తెలిపారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రత, కౌంటింగ్ రూమ్‌ల ఏర్పాట్లను శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, గోదావరిఖని ఏసీపీ రమేశ్, మంథని సీఐ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాలు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు, ఇతరత్రా పూర్తి సదుపాయాల గురించి చర్చించారు.